వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జనవరి 19, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

### అనుచరులతో నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్న మహిపాల్‌రెడ్డి




పటాన్‌చెరు : పటాన్‌చెరు శాసనసభ్యుడు మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం తప్పిదమని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.

# ఫిబ్రవరిలో మున్సిపోల్స్

## మేడారంలో కేబినెట్ కీలక నిర్ణయాలు

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణ
- బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం సర్క్యూట్
- మెట్రో రెండో దశ భూసేకరణకు రూ.2,787 కోట్లు
- మహాత్మాగాంధీ వర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలలకు అనుమతి
- వెల్లడించిన మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి, సీతక్క



హైదరాబాద్: రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లతో వాటిలోని 2,999 వార్డులు/డివిజన్లకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక

మిగతా 2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం

- బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ
- సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్
- పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ

మిగతా 2లో

### ఐఐటీ మద్రాస్, ఐబీఎం క్వాంటం కోర్సులకు

# పోటెత్తిన ఏపీ యువత

- సీఎం చంద్రబాబు స్పందన
- క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు ఏపీ నుంచి విశేష స్పందన
- ఇప్పటికే 50 వేలకు పైగా అడ్మిషన్లు నమోదు
- లక్ష మంది నిపుణులను తయారు చేయడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- ఏపీని క్వాంటం రీసెర్చ్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
- కోర్సు విజేతలను వ్యక్తిగతంగా సత్కరిస్తానని ప్రకటన



ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ సంయుక్తంగా ఎన్‌పీటీఈఎల్ (ఉచితంగా) కింద అందిస్తున్న 'అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్' కోర్సుకు ఆంధ్రప్రదేశ్ నుంచి విశేష స్పందన రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కోర్సులో ఇప్పటికే రాష్ట్రం నుంచి 50,000 మందికి పైగా విద్యార్థులు చేరడం సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందిస్తూ, క్వాంటం టెక్నాలజీలో అంతర్జాతీయ ప్రమాణాలతో లక్ష మంది నిపుణులను తయారు చేయాలన్న తమ లక్ష్యానికి ఈ స్పందన మరింత బలాన్నిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు, దీర్ఘకాలిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా

మిగతా 2లో



# మీరు, మీరు చూసుకోండి...

- మా మంత్రుల జోలికి రావొద్దు: మీడియాకు రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- మీడియా సంస్థల మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలన్న సీఎం రేవంత్
- మంత్రులను బద్నాం చేయవద్దు, రాసేముందు తన వివరణ తీసుకోవాలని సూచన
- సింగరేణి టెండర్లలో అవినీతికి తావులేదు, అనుభవం ఉన్నవారికే కాంట్రాక్టులు అని స్పష్టం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా సంస్థలపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తమ మంత్రుల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వార్తలు రాయవద్దని, మీడియా సంస్థల మధ్య ఏవైనా గొడవలుంటే తలుపులు మూసుకుని కొట్టుకోండి అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సింగరేణి బొగ్గు గనుల కేటాయింపులో కుంభకోణం జరిగిందంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏదులాపురంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మీడియాను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "మీకు గొడవలుంటే మీరు, మీరు చూసుకోండి.

- మిగతా 2వ పేజీలో



## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేయండి

- బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్‌ను ఆదరించండి
- బెంగాల్ ప్రజలకు మోదీ పిలుపు

సింగూర్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదార్లను కాపాడుతూ దేశ భద్రతతో ఆటలాడుతున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పశ్చిమబెంగాల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలంటే 'మహా జంగిల్‌రాజ్'ను అంతం చేయాల్సిందే.

2లో

# వైసీపీ నేతలపై మంత్రి గొట్టిపాటి ఫైర్



- వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే
- ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి: మంత్రి గొట్టిపాటి
- వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులుముతున్నారంటూ ఆగ్రహం
- పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని విమర్శలు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.



## మిన్నెపొలిస్‌లో 'వలస'ల రగడ

### వ్యతిరేక, అనుకూల వర్గాల ఘర్షణ

మిన్నెపొలిస్: ట్రంప్ సర్కారు వలసల అణచివేత చర్యలపై అమెరికాలో మిన్నెసోటా రాష్ట్రంలోని మిన్నెపొలిస్ అట్టుడుకుతోంది. వలసల వ్యతిరేక, అనుకూల వర్గాల నడుమ ఘర్షణలు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు

వాయిస్ టుడే
సోమవారం, జనవరి 19, 2026




## మీరు, మీరు చూసుకోండి...

మా మంత్రుల జోలికి మాత్రం రావొద్దు. ఏదైనా రాసేముందు నన్ను వివరణ అడగండి, నేను ఎప్పుడైనా అందుబాటులో ఉంటాను. అంతేకానీ మా మంత్రులను బద్నాం చేయొద్దు. వారిపై వార్తలు వస్తే నా గౌరవానికి భంగం కలుగుతుంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మీడియా సంస్థల మధ్య వివాదం నడుస్తోందన్న ప్రచారం నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆరచవతీతీచస్ నేతలు బలపడేలా తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆ రెండు మీడియా సంస్థలకు హితవు పలికారు.అనంతరం సింగరేణి అంశంపై మాట్లాడుతూ, కొన్ని పత్రికలు బొగ్గు మాయమైందని, కుంభకోణం జరిగిందని అసత్యాలు రాస్తున్నాయని విమర్శించారు. "సింగరేణి టెండర్లను అనుభవం ఉన్న సంస్థలకే ఇస్తాం. ఇందులో ఏ మాత్రం అవినీతికి తావు లేదు. మా రెండేళ్ల పాలనలో ఎలాంటి అవకతవకలు జరగలేదు" అని ఆయన స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లా నుంచే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని గుర్తు చేసుకున్న రేవంత్, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా రూ.362 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, ఆ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డు పొందాలంటే ఎవరో ఒకరు చనిపోవాల్సిన దుస్థితి ఉండేదని, కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇస్తే, తాము ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని, వైఎసచవతీతీచర్ ఉచిత విద్యుత్ స్ఫూర్తితో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నామని వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదలకు కేటాయించామని చెప్పారు. భద్రాచలం అభివృద్ధిపై మాట్లాడుతూ, కేసీఆర్ రూ.100 కోట్లు ఇస్తానని మాట తప్పారని, తమ ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. మంత్రులంతా సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు.తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఐఐటీ మద్రాస్, ఐబీఎం క్వాంటం కోర్సులకు పోటెత్తిన ఏపీ యువత...

నిలబెడతామని ఆయన స్పష్టం చేశారు.భవిష్యత్తు క్వాంటం టెక్నాలజీదేనని పేర్కొన్న చంద్రబాబు, ఈ కోర్సులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన వారిని తానే వ్యక్తిగతంగా సత్కరిస్తానని ప్రకటించారు. క్వాంటం రంగంలో భవిష్యత్ ప్రపంచ నాయకులుగా ఎదిగే వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేయండి

అభివృద్ధి కావాలన్నా, పెట్టుబడిదారులను ఆకర్షించాలన్నా తృణమూల్‌ను చిత్తుగా ఓడించాల్సిందే" అన్నారు. మోదీ ఆదివారం హుగ్లీ జిల్లాలోని సింగూర్‌లో పర్యటించారు. రూ.830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మూడు వందే భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. రాబోయే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మహా జంగిల్‌రాజ్‌కు, బీజేపీ సుపరిపాలనకు పోరు జరగనుందన్నారు. తప్పుడు డాక్యుమెంట్లతో స్థిరపడిన చొరబాటుదార్లను తాము అధికారంలోకి రాగానే వెనక్కి పంపిస్తామని పునరుద్ఘాటించారు. బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్‌ను ఆదరించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తామన్నారు. "బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత చొరబాట్లు విపరీతంగా పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో సరిహద్దుల్లో కంచె నిర్మాణం ఆగిపోయింది. చొరబాటుదార్లు ప్రభుత్వ సహకారంతో తప్పుడు పత్రాలు సృష్టించి, ఇక్కడే తిష్టవేస్తున్నారు. వారిని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం నిస్సిగ్గుగా కాపాడుతోంది. మేమొచ్చాక వారందరినీ ఏరేస్తాం. బెంగాలీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పని చేస్తున్న అరాచక ప్రభుత్వాన్ని ప్రజలే శిక్షించాలి. సంక్షేమాన్ని అడ్డుకుంటున్న ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరిస్తున్నారు. దేశమంతటా ఈ ధోరణి కనిపిస్తోంది.

# ఫిబ్రవరిలో మున్సిపోల్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం ఇప్పటికే మేయర్/చైర్మన్, కార్పొరేటర్/కౌన్సిలర్ పదవులకు సంబంధించి రిజర్వేషన్లను ప్రకటించింది. ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 15న శివరాత్రి, 16 నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుండగా, ఆలోగా విద్యార్థులకు పరీక్షలు సైతం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియకు ఇబ్బందులు రాకుండా షెడ్యూల్ రూపొందించాలని సూచించింది. ములుగు జిల్లా మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్కసారలమ్మ సన్నిధిలో ఆదివారం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం మేడారంలో సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత హైదరాబాద్ వెలుపల మంత్రివర్గ సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. కేబినెట్ భేటీ వివరాలను సమాచార, ప్రజాసంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్కతో కలిసి అక్కడే మీడియాకు వెల్లడించారు. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనుండటంతో ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాలను 'టెంపుల్ సర్క్యూట్'పేరుతో ఎకోటూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని తీర్మానించింది. ప్రణాళిక తయారీకి త్వరలో మంత్రివర్గ ఉపసంఘం వేయాలని నిర్ణయించింది. దేవాదాయ, రెవెన్యూ, అటవీ, పర్యాటక, పురాతత్వ శాఖలు సంయుక్తంగా ఫిబ్రవరి తొలివారం నాటికి సమగ్ర నివేదికను అందిస్తాయని మంత్రి పొంగులేటి తెలిపారు. మార్చి 31 నాటికి మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని తీర్మానించామని, నివేదిక తయారీకి కన్సల్టెన్సీని సైతం ఖరారు చేసినట్టు చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సంస్థలకు 14 ప్రాంతాల్లో మార్కెట్ ధర ఆధారంగా భూములు కేటాయించాలని నిర్ణయించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎస్‌బీఐ కార్పొరేట్ కార్యాలయం నిర్మాణానికి వరుసగా 20, 17 కుంటల భూమిని మార్కెట్ ధరకు కేటాయించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు సంబంధించి ఇంతవరకు జరిగిన పురోగతిని కేబినెట్ సమీక్షించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, తదుపరి చర్చ కోసం వచ్చే మంత్రివర్గ సమావేశం ముందు ఫైల్‌ను పెట్టాలని ఆదేశించింది. 'మెట్రో ఫేజ్2ఏ'నాలుగు కారిడార్లు, 'ఫేజ్2బీ'కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం




తీసుకుని రూ.2,787 కోట్ల అంచనాలతో భూ సేకరణ ప్రతిపాదనలను ఆమోదించింది. హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్ మండలంలో ఎకో టౌన్ డెవలప్‌మెంట్‌కు టీజీఐఐసీకి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి శిల్పా లేఅవుట్ రోడ్డు వరకు కొత్తగా 9 కి.మీ. రోడ్డు, ఫ్లైఓవర్ నిర్మాణానికి ఆమోదం. నల్లగొండ జిల్లాలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో న్యాయ, ఫార్మసీ కాలేజీల ఏర్పాటుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. లా కళాశాలకు 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీకి 28 కొత్త పోస్టులు మంజూరు చేసింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రిజిస్ట్రార్ పోస్టు మంజూరు చేసింది. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో హామ్ విధానంలో రూ.11,334 కోట్లతో 6 వేల కి.మీ. రహదారుల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను వేగిరం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.6వేల కోట్లతో గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల రోడ్ల నిర్మాణానికి త్వరలో పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మట్టి రోడ్డు కనిపించదన్నారు.

## ఐఐటీ మద్రాస్, ఐబీఎం క్వాంటం కోర్సులకు పోటెత్తిన ఏపీ యువత...

జాతీయ భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని గవర్నర్ కార్యాలయం తెలిపింది. వలసల అణచివేతపై నిరసనల్లో భాగంగా శనివారం మిన్నియాపోలీస్ డౌన టౌన్‌లో నిరసన కారులు పెద్ద సంఖ్యలో చేరారు. వారికి వలసలపై అణచివేతకు అనుకూల ఆందోళనకారులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొదలైంది. ఒకరిపై ఒకరు స్నో బాల్స్, ఇతర నీటి బెలూన్లను విసురుకున్నారు. ముసుగులు ధరించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇళ్ల నుంచి, కార్ల నుంచి ప్రజలను బయటకు లాగడమే కాక.. దూకుడుగా వ్యవహరిస్తున్నారని నిరసనకారులు విమర్శించారు. తక్కువగా ఉన్న అనుకూల సమూహాన్ని తరిమికొట్టిన నిరసన కారులు, అనుకూల ఆందోళనకారుల్లో ఒకరైన జేక్‌లాంగ్‌ను పట్టుకుని దాడిచేశారు. గతేడాది జనవరి 6న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించిన వారిలో జేక్ ఉన్నారు. ఆయన బేస్‌బాల్ బ్యాట్‌తో అధికారిపై దాడి చేయడం సహా పలు నేరాలకు పాల్పడినట్లు అభియోగాలున్నాయి. క్షమాభిక్షతో బయటికి వచ్చిన జేక్.. ఫ్లోరిడాలోని యూఎస్ సెనేట్‌కు పోటీ చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. మిన్నెపొలిస్, సెయింట్ పాల్ జంట నగరాల్లో వలసలపై అణచివేత చర్యల్లో భాగంగా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఇటీవల 2వేల మందికి పైగా ఫెడరల్ అధికారులను తరలించింది. ఇమ్మిగ్రేషన్ అమలును వేగవంతం చేసింది. నాటి నుంచి ప్రతిరోజూ నిరసనలు జరుగుతున్నాయి. ట్విన్ సిటీస్‌లో జరుగుతున్న ఇమ్మిగ్రేషన్ ఆపరేషన్‌లో ఇటీవల ఒక మహిళ మరణించింది. అమెరికా పౌరురాలైన ఆమెను జనవరి 7న జరిగిన ఘర్షణలో ఇమ్మిగ్రేషన్ అధికారులు కాల్చి చంపారు. దీంతో శనివారం అధికారులు శాంతియుతంగా నిరసనకారులపై ఎలాంటి నిర్బంధం, టియర్ గ్యాస్‌ను కూడా ప్రయోగించలేదు. మిన్నెసోటా స్టేట్ ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటానికే కాదు, శాంతియుతంగా సమావేశమయ్యే ప్రజల హక్కులకు మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని డెమొక్రటిక్ గవర్నర్ టిమ్ వాల్జ్ తెలిపారు. అయితే, దేశంలో ఉండటానికి హక్కు లేని అక్రమ వలసదారుల అరెస్టు, నిర్బంధం బహిష్కరణ కోసం తాము పోరాడుతూనే ఉంటామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్ లాఫ్లిన్ అన్నారు.

## వైసీపీ నేతలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు. వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.

## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు: భట్టి విక్రమార్క

**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్**

**కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం**

**ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి**



కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజా ప్రతినిధులను లాగొద్దు.వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన దుండిగల్ సర్కిల్ బీజేపీ నాయకులు



కుత్బుల్లాపూర్ జనవరి18(వాయిస్ టుడే): దుండిగల్ సర్కిల్ పరిధి గ్రామాలు బౌరంపేట్, దుండిగల్, నాగులూరు, డి పోచంపల్లి, బహదూర్ పల్లి, మల్లంపేట్ గ్రామాలలోని కంజర్వేషన్ జోన్ ఎత్తి వేయడంలో ప్రత్యేక చొరవ తీసుకొని రైతులను ఆదుకోవాలని వినతి పత్రం ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ నాయకులు గోనె మల్లారెడ్డి,ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్,దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి,తురాయి భాను గౌడ్,నర్సింగ్ రావ్,ఆర్ నర్సింహా చారి,ఏ శ్రీనివాస్ యాదవ్,ఎం అతీష్ బాబు,ఎం వెంకటేష్ నాయక్, శివనాయక్, విజయ్ నాయక్, రోహిత్ నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, క్యాసారం రాజు,సుడే బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం వ్యవహారం బడా బాబులకు ఒక న్యాయం? రైతులకు ఒక న్యాయమా? అని ప్రశ్నిస్తూ

హెచండిఏ మాస్టర్ ప్లాన్ లో అమాయక, పేద రైతులకు నష్టకరంగా జోన్ల నిర్ణయం

గత 11 సంవత్సరాలుగా మార్పులకు నోచుకోని జోన్లు

రైతులకు అనుకూలంగా జోన్ల మార్పిడి కోసం చర్చ

హైదరాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం 7257 చ. కిమీ. విస్తీర్ణంతో 2013 లో మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగింది.

ప్రస్తుతం హెచచవతీతీచండిఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాలలోని 70 మండలాలు, 24 మునిసిపాలిటీలు, 8 మునిసిపల్ కార్పొరేషన్లు, సుమారు 750 గ్రామాలు ఉన్నాయి. అయితే ఇటీవల 20 మునిసిపాలిటీలు, 7 మునిసిపల్ కార్పొరేషన్లను జిహెచచవతీతీచంసి లో విలీనం చేయడం జరిగింది.

మస్టర్ ప్లాన్ వల్ల ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి ఏమోగానీ రైతుల పాలిట మాత్రం శాపంగా మారింది.

మాస్టర్ ప్లాన్ లో భూములను కన్సర్వేషన్ (వ్యవసాయం) పబ్లిక్-సెమి పబ్లిక్, రిక్రియేషన్, ఓపెన్ స్పేస్, ట్రాఫిక్, రవాణా, పెరి-అర్బన్, రెసిడెన్సియల్ (నివాస), కమర్షియల్ (వాణిజ్య), ఇండస్ట్రియల్ (పారిశ్రామిక), మల్టిపుల్ (బహుళ ప్రయోజన) తదితర జోన్లుగా విభజించడం జరిగింది.

పేద, అమాయక, సన్న, చిన్నకారు రైతుల భూములు ఇండ్ల నిర్మాణానికి కూడా అవకాశం లేని కన్సర్వేషన్ లాంటి జోన్లలో ఉన్నాయి. ఈ కారణంగా దాదాపు 50 వేల మంది రైతులు తమ భూములలో సొంత ఇల్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేదు.

మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడా బాబులు, పలుకుబడి గల వారి భూములు ఎన్ని అంతస్తులైనా ఇల్లు నిర్మించుకునే అవకాశం ఉండే రెసిడెన్సియల్, ముల్టీపుల్ జోన్లలో ఉన్నాయి. పేదలు - ధనవంతుల మధ్య ఉండే అంతరం ఇక్కడే తెలుస్తుంది. వీరు వందల కోట్లకు పడగలెత్తుతుండగా పేదలు పేదవారుగానే మిగిలిపోతున్నారు. ఎకరా, రెండెకరాల భూమి ఉన్న రైతులు కూడా సొంత ఇండ్లకు దూరమవుతున్నారు. భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి ఉంది.

ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న గ్రామాలన్నింటిని మునిసిపాలిటీలుగా మార్చి జిహెచచవతీతీచంసి లో విలీనం చేయడం జరిగింది. ఈ పరిస్థితిలో రింగ్ రోడ్ లోపల ఉన్న భూములను కన్సర్వేషన్ / ఓపెన్ /పబ్లిక్/రిక్రియేషన్/పేరి-అర్బన్ తదితర జోన్ల లో ఉంచడంలో అర్థమే లేదు.

మరోవైపు ప్రభుత్వం హిల్ట్ పాలసీ ద్వారా ఒక్క కలం పోటుతో 9200 ఎకరాల పారిశ్రామిక జోన్ లో ఉన్న భూములను మల్టిపుల్ జోన్ లోకి మార్చడం జరిగింది.

హెచండిఏ పరిధిలో ఓ ఆర్ ఆర్ లోపల, బయట వివిధ జోన్లు లో ఉన్న రైతుల భూములను నివాస/బహుళ ప్రయోజన (రెసిడెంటిల్/మల్టీపుల్) జోన్ల లోకి ఎందుకు మార్చడం లేదు? భూ వినియోగ మార్పిడి దరఖాస్తులు సంవత్సరాల తరబడి ఎందుకు పెండింగ్ లో పెడుతున్నారు? పేద, చిన్న, సన్న కారు, అమాయక రైతులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు?


రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న మాస్టర్ ప్లాన్ ను తక్షణమే మార్చి రైతులకు అనుకూలమైన రీతిలో రూపొందించవలసి ఉంది. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్, దుండిగల్, డి పోచంపల్లి,మల్లంపేట్,బహదూర్ పల్లి, గాగిల్లాపూర్,నాగులూరు, శంబిపూర్ రెవిన్యూ గ్రామాల ని 3 డివిజన్లుగా విభజించి జిహెచచవతీతీచంసి లో విలీనం చేసి రైతులమీద మరింత భారం మోపడం జరిగింది అటు రైతు బందుకు గాని రైతు రుణమాఫీ కి గాని నోచుకోని పరిస్థితి ఇటు భూమి కంజర్వేషన్ జోన్ నుండి మల్టిపర్పస్ జోన్ మార్చకుండా కుటుంబం పెరిగి చిన్న ఇల్లు గాని నిర్మించుకొందాం అంటే జోన్ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు కావున దయచేసి రైతులు తరపున దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో కంజర్వేషన్ జోన్ నుండి మల్టిపర్పస్ జోన్ మార్పిడికి కృషి చేసి రైతులను ఆదుకోగలరని మనవి.



## నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నర్సారెడ్డి తేజ రెడ్డి(ఎన్టీఆర్)

కుత్బుల్లాపూర్ జనవరి 18(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 276 ప్రగతినగర్ డివిజన్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డితేజ రెడ్డి(ఎన్టీఆర్) . ఈ సందర్భంగా నర్సారెడ్డి తేజ రెడ్డి మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలంగాణలో నిజాం కాలం నుంచి ఉన్న పటేల్-పట్వారీ (కరణం-మునసూబు) వ్యవస్థను రద్దు చేసి గ్రామీణ స్థాయిలో భూమి రికార్డుల నిర్వహణ మరియు రెవెన్యూ వ్యవహారాలను ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించారని మరియు రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలు అమలు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ వర్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, భాస్కరాచారి, సురేందర్, హరీష్, శివ ప్రసాద్, ప్రతాప్ మరియు నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జనవరి 18(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ ఖమన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడని కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సినిమా రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా తనదైన ముద్ర వేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొంటూ, ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ

### ఎమ్మెల్యే,బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ జనవరి 18( వాయిస్ టుడే): చింతల్‌లోని బిరస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల సమన్వయ సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకై ఎన్నికల్లో పాటించవలసిన వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికై పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని, అబద్ధపు హామీలతో గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన తీరును ప్రజలు గుర్తించారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చినా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేయాలన్నారు. ఎన్నికల్లో కేవలం బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మాత్రమే దృష్టిలో ఉంచుకొని ప్రచారం నిర్వహించాలని, ఎందుకంటే మన పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపుకై కష్టపడి పనిచేసినపుడే అభ్యర్థి గెలుపు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాక్స్ డైరెక్టర్లు, పార్టీ మున్సిపాలిటి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ప్రతీక ఎన్టీ రామారావు

### కొప్పుల నరసింహారెడ్డి



హైదరాబాద్ జనవరి 19(వాయిస్ టుడే ): తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం పనమా చౌరస్తా వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కొడాలి గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లు మంగారెడ్డి, సోలంకి రవి,విజయ్, లింగాచారి,మధుసూదన్ చారి బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి యూనియన్ నేత చెవ్వ సతీష్ కుమార్‌ను పరామర్శించిన మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్ జనవరి 19 (వాయిస్ టుడే): తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చెవ్వ సతీష్ కుమార్ ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు పరామర్శించారు. సతీష్ కుమార్ కుమారుడు నవీన్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో సైదాబాద్ లోని వారి నివాసానికి వెళ్లిన మధుయాష్కి సతీష్ కుమార్ ని పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రాజు , ప్రతినిధులు ఎం. రామచందర్, సి. రాజు, బడుగు మహేష్, నాయకులు నోముల రవీందర్ గౌడ్, దాము మహేందర్ యాదవ్, నవీన్ రెడ్డి, సయ్యద్ రిజ్వాన్, ఇర్ఫాన్, సయ్యద్ ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు తరలిన ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు

### ఉజ్వల పోరాట ఘట్టాలు... వెలకట్టలేని త్యాగాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జెండా సీపీఐ




నాచారం (వాయిస్ టుడే ):ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ శతాబ్ది వందేళ్ళ భారీ బహిరంగ సభకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి తరపున పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.సీపీఐ జిందాబాద్, ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్నదని, అధికార కాంక్ష లేకుండా నిత్యం ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసి ప్రజలతో మమేకమై ఉన్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. అందుకే 100 సంవత్సరాలుగా ఉజ్వల పోరాట ఘట్టాలు... వెలకట్టలేని త్యాగాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జెండా సీపీఐ అని అన్నారు. కానీ ప్రస్తుత రాజకీయాలు సేవా గుణాన్ని మరిచారని, ధన దోపిడీ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారే తప్ప ప్రజా ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలించడం లేదన్నారు. అందుకే 100ఏళ్ల ఉత్సాహంతో రానున్న రోజుల్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితులకు తగట్టుగా ప్రజా ఉద్యమాలను రూపొందిస్తామని వారు తెలిపారు.ఈ ఖమ్మంకు తరలిన వారిలో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు నారా నర్సింహా, పి. రామ్ నారాయణ,లక్ష్మీ నారాయణ, పరమేశ్వర్, సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి ఎండీ. బషీర్, మండల కార్యవర్గ సభ్యులు మిరియాల సాయిలు, నర్సింహా రావు, రాఘవేంద్రరావు, రాజేందర్, జాన్, భిక్షపతి, నర్సింగరావు, స్వామి దాస్, కుమార్, శ్రీనివాస్, కృపాకర్, ఆదినారాయణ, రాజమల్లయ్య, శోభ, రజిని, శ్రీధర్ రెడ్డి,ఏఐఎసచవతీతీచఫ్ నేతలు మహేష్, అజీమ్, సమీర్, కుమార్, ఏఐవైఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, జహంగీర్, సతీష్, సాయినాథ్, టూరిజం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి లతో పాటు 80మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూన శ్రీశైలం గౌడ్ మరియు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు



కుత్బుల్లాపూర్ జనవరి 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని గాజులరామారం లో వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి జాతర మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రావాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మరియు కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ గార్లకు ఆహ్వాన పత్రికను అందజేసిన శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆర్ బాలరాజ్ ఎం పెంటా రెడ్డి జీ నరసింహా సత్తయ్య ఆర్ నరసింహ కూన వంశీ గౌడ్ పాల్గొన్నారు.



## శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఆలయ కమిటీ సభ్యులు

### వచ్చే నెల 8న ఆలయ కమిటీ ఎన్నికలు

నాచారం (వాయిస్ టుడే): తార్నాకలోని హనుమాన్ నగర్లో 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం మరింత అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీని వేయాలని ఆదివారం కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగాణంలో సమావేశమై తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ గడువు ముగిసినందున ఆలయ అభివృద్ధి కోసం వచ్చె నెల 8న ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందని తెలిపారు. కావున తార్నాక, హనుమాన్ నగర్, గోకుల్ నగర్, లాలాపేట్, ఎర్రకు కాలనీవాసులతో పాటు, భక్తులు 8న జరిగే ఆలయ కమిటీ ఎన్నికలలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తగిన తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ సభ్యులు, శ్రేయోభిలాషులు, భక్తులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సైబరాబాద్ పోలీస్

### సైబరాబాద్‌లో వీకెండ్ –స్పెషల్ డ్రంక్ డ్రైవ్‌లో 231 మందిపై కేసులు..

శేరిలింగంపల్లి, జనవరి 18(వాయిస్ టుడే): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్? స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్?లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 187 ద్విచక్ర వాహనదారులు, 15 ఆటోలు, 29 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్? ఆల్కహాల్? కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 203 మంది ఎంజి/100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజి/100 ఎంఎల్ నుంచి 300 ఎంజి/100ఎంఎల్ మధ్య, 12 మంది 301 ఎంజి/100 ఎంఎల్ నుంచి 550 ఎంజి/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్? సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్? చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్? పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్? 105 (కల్పబుల్? హోమిసైడ్? నాట్? అమౌంటింగ్? టు మర్డర్?) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం 12 నుండి 17వ తేదీలలో మొత్తం 45 డ్రంక్? డ్రైవింగ్? కేసులను కోర్టులు పరిష్కరించాయి. 05మందికి జరిమానా, సోషల్? సర్వీస్, 40 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్? పోలీస్ అధికారులు తెలిపారు.



## హైదరాబాద్‌కు ఆ ఘనత దక్కినందుకు గర్వంగా ఉంది

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

### మార్చిలో హాకీ అంతర్జాతీయ పోటీలు..

శేరిలింగంపల్లి, జనవరి 18(వాయిస్ టుడే): హాకీ అంతర్జాతీయ పోటీలకు హైదరాబాద్, గచ్చిబౌలి వేదిక అవ్వడం ఏంతో గర్వ కారణం అని, మన ప్రాంతం ఆతిథ్యం ఇవ్వడం చాలా గొప్ప విషయం అని, మన ప్రాంతానికి దక్కిన గొప్ప గౌరవం అని, హాకీ అంతర్జాతీయ పోటీలకు మన శేరిలింగంపల్లి, గచ్చిబౌలి ప్రాంతంలో చేపట్టడం మనపై భాద్యతలు మరింత పెంచిందని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. తెలంగాణ హాకీ ఆధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ గాంధీతో కలిసి మార్చి 8 నుండి 14 వ తేది వరకు గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే వరల్డ్ కప్ వివరాలను పిఏసి చైర్మన్ గాంధీ కి తెలియచేశారు. ఇండియాతో పాటు అస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెల్స్, ఉరేగ్వే, స్కాట్లాండ్, కొరియా, ఇటలీ తదితర దేశాలు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పోరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్‌టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### – పిల్లలకు పుస్తకాలు, పండ్ల పంపిణీ

కూకట్‌పల్లి జనవరి 18(వాయిస్ టుడే) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని కే?పిహెచ్?బీ 114వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్?టీయూ సర్కిల్?లోని ఎన్?టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రమ్యా గ్రౌండ్, వసంత్ నగర్ సెంటర్?లలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు చిన్నారులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం అంకితమైన ఎన్?టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, వేములపల్లి రాజా, శివ సత్యనారాయణ, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపికృష్ణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ళ ఉమా, సుబ్బారావు, మదన్మోహన్ దొప్పలపూడి, కిషోర్ కేతినేని, కే వి ఆర్ చౌదరి , చెరుకూరి రవి, సాంబశివరావు, శివ, పవన్, రామకృష్ణ, గౌతమ్, మణిదీప్, సందీప్, ఆదిలక్ష్మి, రేఖ, సరళ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న లలిత కే ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 18 జనవరి (వాయిస్ టుడే) : శ్రీ అన్నపూర్ణ దేవి అన్న సమర్పణ సొసైటీ ఆధ్వర్యంలో రహేమత్ నగర్ చౌరస్తాలోని ప్రతినెల అమావాస్య రోజున పొద్దున్న అల్పాహారం 300 మందికి మరియు మధ్యాహ్నం భోజనం వెయ్యి మందికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శ్రీ అన్నపూర్ణ దేవి అన్న సమర్పణ సొసైటీలో నూతన మెంబెర్ గా చేరిన లలిత కేయన్ రెడ్డి చేరి 20 వేళ రూపాయల నగదు 50 కిలో బియ్యం అందించారు..ఈ కార్యక్రమం.. ఆర్గనైజర్స్: టి. కృష్ణమూర్తి గుప్త, ఎం. శ్యామ్ రావు, జి. నటరాజ్ యాదవ్, బి. ఆంజనేయులు యాదవ్, బి. నాగార్జున గుప్త, పి.వి.బ్రహ్మానందం గుప్త, కె. ప్రభు గుప్త, టి.శ్రీనివాస్, జి. సత్యనారాయణ గౌడ్, రాజేందర్ కుమార్ గాంధీ, సుభాష్ అగర్వాల్, నరేష్ జైన్, జి. మౌలీశ్వర్. పాల్గొన్నారు..



## సెంట్రింగ్ యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డు పంపిణీ

జూబ్లీహిల్స్..18 జనవరి (వాయిస్ టుడే) రహేమత్ నగర్ డివిజన్..ఎచ్.. ఎఫ్ నగర్ లో ఉన్న సెంట్రింగ్ యూనియన్ ఆఫీస్ లోనే. ప్రతినెల అమావాస్య రోజు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వారు చేసే పనులపై నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు అలాగే సెంట్రింగ్ యూనియన్ సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు.. ఈ కార్యక్రమం లో ప్రెసడెట్ అహ్మద్.. యదన్న చెర్మన్.. రమేష్.. బంగారి.. రాజు గౌడ్.. ట్రైషన్ శ్రీను.. బాలు.. శంకర్.. ముజీబ్.. ఫరూక్.. శ్రీను ఇతరులు పాల్గున్నారు..



## బజరంగ్ సేన క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 18: కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు వస్తున్న బెదిరింపులు, ఆలయ ఆస్తులపై అనధికార నిర్మాణాలు జరిగినట్లు నివేదించబడిన సంఘటనల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. అలయ ఆస్తులను రక్షించడానికి, చట్టపరమైన సమ్మతిని నిర్ధారించడానికి ప్రభుత్వం వెంటనేతగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మహిళా అధ్యక్షురాలు శ్రీనివాస్ వాణి మాట్లాడుతూ.. ఆలయాల రక్షణ కోసం హిందువులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. మతపరమైన ప్రదేశాలు, భూములను రక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజ సమస్యలపై నిఘా పెంచాలని ఆమె కోరారు.

చట్టబద్ధమైన మార్గాల ద్వార, అధికారులతో సహకార భాగస్వామ్యం ద్వారా హిందూ మత సంస్థలను పరిరక్షించడంలో బజరంగ్ సేన నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి వోరుగంటి, ఉపాధ్యక్షులు రాఘవ బిరాదార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మనోజ్ మొగల్గిడ్డి, యువజన కార్యదర్శి నరేష్, ప్రవీణ్ యాదవ్, ఆఫీస్ బేరర్లు, క్రియాశీలక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, జనవరి 18(వాయిస్ టుడే): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా జేఎన్టీయూ సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దీపక్ చౌదరి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రేమ కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు నటసార్వభౌముడిగానే కాకుండా బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ నలుమూలలకు చాటిన మహనీయుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగు ప్రజలను భారతదేశం గర్వపడే స్థాయికి తీసుకువెళ్లారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేటి రాజకీయ నాయకులు రాష్ట్రాలను పాలించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ హెచ్‌పి రోడ్డులో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నిర్వహణ



కూకట్ పల్లి జనవరి 18(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పరిధిలోని హెచ్?పి రోడ్డులో ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో అన్న నటరత్న, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ జీవితంలో చేసిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడిగా ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూము సాగర్ పటేల్, రమేష్ గౌడ్, కొత్తపల్లి రామ్ గౌడ్, జానకమ్మ, శ్రీనివాస్ గౌడ్, గణపతి తదితరులు పాల్గొని ఎన్టీఆర్?కు ఘన నివాళులు అర్పించారు. అలాగే పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్

కూకట్ పల్లి జనవరి 18(వాయిస్ టుడే): విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, తెలుగు రాష్ట్రాల ఆరాధ్య నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా మూసాపేట్?లోని వసుంధర హాస్పిటల్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి తరాలు సైతం ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగువారి గౌరవాన్ని మరింత పెంచే దిశగా ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించారు.



# దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలి

## యం సిపిఐ ( యు) జాతీయ నేతలు మద్ది కాయల అశోక్ ఓంకార్, కుల్దీప్ సింగ్...



సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): అంతర్జాతీయ, జాతీయ పరిస్థితుల నేపథ్యంలో నేడు ప్రపంచవ్యాప్తంగా, దేశంలో కమ్యూనిస్టు వామపక్ష శక్తుల ఏకీకరణ కావలసిన చారిత్రక నైపథ్యం ఏర్పడిందని అందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు ఐక్యం కావాలని యంసిపిఐ యు జాతీయ నేతలు మద్ది కాయల అశోక్ ఓంకార్, కుల్దీప్ సింగ్ లు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్, బాగ్ లింగం పల్లి లోని ఓంకార్ బిల్డింగ్ లో యం సి పి ఐ (యు) బుల్లెట్ బ్యూరో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుంచి కొన్ని స్వల్ప భిన్నప్రాయాలు కలిగి వేరువేరు ఆర్గనైజేషన్ గా పనిచేసిన పార్టీ ఈ సమావేశంలో ఒకే ఆర్గనైజేషన్ గా ఏర్పడాలని దానిలో భాగంగా 2026 ఫిబ్రవరి 23 24 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రం జోద్పూర్ లో ఆల్ ఇండియా ఐక్య కన్వెన్షన్ నిర్వహించాలని, ఈ కన్వెన్షన్ కు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ బీహార్ పశ్చిమబెంగాల్ జార్ఖండ్ ఉత్తరప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ పంజాబ్ రాజస్థాన్ కేరళ తమిళనాడు రాష్ట్రాల నుంచి 2000 మంది ప్రతినిధులను ఈ సమావేశానికి ఎంపిక చేసిందన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు వామపక్ష శక్తులను ఏకీకరణ చేసే పనిని వేగవంతం చేయాలని వర్గ సామాజిక ప్రజా పోరాటాలను బలోపేతం చేయడం ద్వారా దేశంలో మనువాద ఫాసిస్టు కార్పొరేట్ హార్దిక నియంతృత్వ శక్తులను ఓడించాలన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానం తన స్వంత దేశంలో సైతం ప్రజలు వ్యతిరేకంగా ఏకమవుతున్న సందర్భంగా ఆ దేశంలో, సామ్రాజవాద పెట్టుబడిదారి దేశాల్లో వచ్చిన సంక్షోభాను తెలివుగా పెట్టుబడిదారి వ్యవస్థకు సామ్రాజ్యావాదానికి నాయకత్వం వహిస్తున్న అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ పక్కదారి పట్టిస్తూ వివిధ వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రత్యక్ష పరీక్ష జోక్యంతో వాటి సహజ వనరులపై గుత్తాధిపత్యం కోసం యుద్ధాలను సృష్టిస్తుందన్నారు. అందులో భాగంగానే వెనిజువెలా దేశ అధ్యక్షుడు అతని సతీమణిని అమెరికా తన కస్టడీలో పెట్టుకోవడం, రష్యాపై కవింపుకు దిగడం ఇరాన్ పై కయ్యానికి కాలు దువ్వడం షరియాపై దాడులు చేయడం, పాకిస్తాన్ ను ప్రేరేపించి భారత్ పై ఉసిగొల్పే విధానం అంత సాంప్రవా జవాద సంక్షోభంలో భాగంగా పతనమవుతున్న పెట్టుబడిదారీ సమాజంలో గుర్తించాలన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు హోమపక్ష శక్తుల ఐక్యత ఏకైక మార్గమని ఈ సమావేశం ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో యం సి పి ఐ (యు) వివిధ రాష్ట్రాల జాతీయ నేతలు గాధగోని రవి, వల్లెపు ఉపేందర్ రెడ్డి, కిరణ్ జీత్ సింగ్, షేఖాన్ , ప్రేమ్ సింగ్, కాటం నాగభూషణం, అనుభవిష్ దాస్ శాస్త్రి, రాంపాల్ షైనీ, మహేందర్ నేహా, నదీమ్ ఖాన్, భూప్ నారాయణ సింగ్, మనోరంజన్ ఠాకూర్, డెన్నిస్ దామోదర్, ఉన్ని కృష్ణన్ పొట్టి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాదవ్ తుకారం,తదితరులు పాల్గొన్నారు.



## జాగో భాగ్యనగర్ - చలో బాలాపూర్" పిలుపు

సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): భాగ్యనగర్ పరిసర ప్రాంతాల్లో బంగ్లాదేశ్, రోహింగ్య ముస్లిం చోరుబాటుదారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ "జాగో భాగ్యనగర్ -- చలో బాలాపూర్" కు భాగ్యనగర్ ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. అక్రమ వలసదారులను వెంటనే అరెస్ట్ చేసి తమ దేశాలకు తిరిగి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గోడపత్రిక ను కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ నోముల ప్రకాష్ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 24 న ధర్మ రక్షణ సభ బాలాపూర్ గణేష్ చౌక్ వద్ద నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భాగ్యనగర్ ప్రాంతంలో ఉన్న హిందూ సోదరులు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న సికింద్రాబాద్ -- భాగ్యనగర్ కన్వీనర్ భాస్కర్ గిరి హిందూ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మున్నూరు చందు, బిజెపి నాయకులు, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బిజెపి బి.ఆర్.ఎస్ పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్




హైదరాబాద్ జనవరి 18 (వాయిస్ టూ డే): కాంగ్రెస్ బిజెపి బి.ఆర్.ఎస్ పార్టీ లకు బీసీలపై చిత్తశుద్ధి లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అమలుపై ,అలాగే ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో ఏం.పి. ఆర్.కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్ బాబు కేసులు వేసి ఇప్పటికే కొట్లాడుతున్నారని తెలిపారు. దీనిపై ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ కూడా మాట్లాడడం లేదని ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. బీసీల కోసం కోర్టు లలో పిటిషన్ వేసి పోరాడుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని, గతంలో బి.ఆర్.ఎస్. ప్రభుత్వం కూడా బీసీ, ఎస్సీ ఎస్టీలను రాజ్యాధికారం వైపు రాకుండా స్కీముల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చారని తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు తక్కువ శాతం రిజర్వేషన్లు కేటాయించడం లో అన్యాయమని, ఈ ఎన్నికల్లో బీసీలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు.జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని బీసీలకు బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని అన్ని పార్టీల నాయకులను ఓడించి. మెజారిటీ స్థానాలను బీసీలు కైవసం చేసుకోవాలని కోరారు.గతంలో టిఆరచవతీతీచస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ పేరుతో వేలాది ఎకరాలు కబ్జా చేశారని, అదేవిధంగా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూభారతి పేరుతో వేలాది ఎకరాలు భూమిని కొల్లగొడుతున్నారని, బీసీలను అధికారంలోకి రాకుండా రాష్ట్రంలోని సంపదనంతా అగ్రవర్ణాల దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలంతా ఏకమై మన సంపదను కాపాడుకోవడానికి రాబోయే తరాలకు మన సంపదను అందించాలంటే ఆర్ కృష్ణన్న నాయకత్వంలో పోరాటానికి సిద్ధం కావాలని, మన రిజర్వేషన్లు సాధించుకొని, తద్వారనే రాజ్యాధికారం సాధించుకోగలుగుతామని అన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు రవీందర్‌కు (బబ్లు) ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సీనియర్ పాత్రికేయుడు రవీందర్ సింగ్ (బబ్లు) జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు అంబర్ పేట లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి పి సి సి సెక్రటరీ శంబుల శ్రీకాంత్ గౌడ్ రవీందర్ కు కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా శంబుల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, రవీందర్ (బబ్లు) గత కొన్నేళ్లుగా పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నారని, నిజాలను నిక్కచ్చిగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను మీడియా ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ప్రజల పక్షాన నిలిచే మంచి జర్నలిస్టుగా రవీందర్ గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మిత్రులు, సహచరులు రవీందర్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## తలసాని మర్యాదపూర్వకంగా కలిసిన నోముల ప్రకాష్

సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ కోసం తలపెట్టిన ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తూ బిఆర్?ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నోముల ప్రకాష్ సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నోముల ప్రకాష్ పోరాటం చేస్తున్న నాయకులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ హక్కు కోసం ముందుకు వచ్చిన ప్రతి నాయకుడూ ప్రజల కోసం పనిచేస్తున్నారు. ఈ ఉద్యమం విజయవంతం చేయడానికి పార్టీ నాయకత్వం పక్కన నిలుస్తుంది" అని తెలిపారు. నోముల ప్రకాష్ మాట్లాడుతూ "సికింద్రాబాద్ ప్రజల ఆకాంక్షల కోసం తీసుకున్న పోరాటం మరింత వేగంగా కొనసాగుతుందనీ తెలిపారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రోత్సాహం మాకు మరింత శక్తినిస్తుందనీ నోముల ప్రకాష్ అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ సాధించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకమై ముందుకు సాగుతారని వారిరువురు ప్రకటించారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యుల సన్మానం



సికింద్రాబాద్, జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ కార్పోరేషన్ సాధన ఉద్యమానికి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎనలేని ప్రోత్సాహం, సహకారం అందిస్తున్నారని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు కలిసి సన్మానించి తమ ఉద్యమానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 220 సంవత్సరాల చరిత్ర కలిగిన సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రలను ప్రజలకు వివరించి ప్రజలు తమ ఉద్యమానికి మద్దతు తెలిపేలా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎంతో కృషి చేశారని అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నాడు నిర్వహించ తలపెట్టిన శాంతి ర్యాలీకి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ ఉద్యమానికి మద్దతు తెలిపారని, ఆందోళనలో పాల్గొన్న ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సికింద్రాబాద్ కార్పోరేషన్ ఏర్పాటయ్యే వరకు ఎన్ని అడ్డంకులు కల్పించిన తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్, సభ్యులు శైలేందర్, సునీల్, జగదీష్, కృష్ణ ముదిరాజ్, సాగర్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గం సర్పంచులు, ఉప సర్పంచ్ లను ఘన సన్మానం

నాచారం (వాయిస్ టుడే):స్వాగత్ గ్రాండ్ హోటల్ లో కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు ఘనంగా నిర్వహించారు .తెలంగాణతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి శాలివాహన ప్రజాపతి నాయకులు హాజరయ్యారు రానున్న రోజుల్లో కుమ్మర్లు రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గం నుండి సర్పంచులుగా ఉప సర్పంచ్ లు గా వార్డ్ మెంబర్లుగా గెలుపు పొందిన 400 పైచిలుకు శాలివాన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ ఆధ్వర్యంలో



ట్రస్ట్ వైస్ చైర్మన్ దాసారం రాజు ప్రజాపతి జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యూపీ మంత్రి దరంబీర్ ప్రజాపతి రిటైర్డ్ ఐజి పూర్ణచంద్రరావు ప్రేమ్చంద్ ప్రజాపతి శివకుమార్ ప్రజాపతి గుజరాతచవతీతీచక్స్ ఎంపీ దినేష్ అన్న వాడియా ప్రజాపతి రాజస్థాన్ శ్రీపతి దం పీఠాధిపతులు గోవింద్ వల్లభ దాస్ మహారాజ్ ప్రజాపతి అనేక మంది కుమ్మర సంఘం నాయకులు పాల్గొన్నారు మల్లికంటి వీరన్న మల్లికంటి యాకన్న శివానంద్ దునకు యాలాద్రి సిల్వర్ శంకర్ సత్యం ఓయూ నరసన్న శాలివాన వెల్ఫేర్ టెస్ట్ నాయకులు ఆర్గనైజర్స్ అనేకమంది పాల్గొన్నారు

## అమావాస్య సందర్భంగా లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం




నాచారం (వాయిస్ టుడే):లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ లోని ప్రధాన రహదారిపై అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం మహాభాగ్యం అని శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహిస్తున్న కార్యక్రమంలో వందలాది మంది కి అన్నదానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం గుప్తా, కోశాధికారి చిదిరె వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీలా రమేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బంగారం తరుగుపై భారీ తగ్గింపు

### వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగే








హైదరాబాద్, జనవరి 18: బంగారం ధరలు రోజు రోజుకు విపరీతంగా పెరిగి పోతున్న తరుణంలో బంగారం వినియోగదారులకు వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ మంచి అవకాశాన్ని కల్పించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎప్పుడూ లేనివిధంగా బంగారం తరుగుపై భారీ తగ్గింపు పథకాన్ని ప్రకటించింది. విఎ తరుగు 3.6 నుంచి అందిస్తున్నట్లు వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ రాజు మడిపడిగే తెలిపారు. ఈ పథకాన్ని ఇమ్మడి జ్యూయిలర్స్ అదినేత ఇమ్మడి రమేష్ ప్రారంభించి వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నీ వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ అన్ని బ్రాంచీ లో ఈ పథకం అమలు లో ఉందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజు మడిపడిగే విజ్ఞప్తి చేశారు. మణికొండతో పాటు త్వరలో ప్రారంభం కానున్న జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, వనస్థలిపురం, బోడుప్పల్ ప్రాంతాల్లోని వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ బ్రాంచీల్లో ఈ పథకం అమలు లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ ఎండీ ధీరజ్, సూరజ్, సీఈఓ సత్యవతి ప్రసన్న, బండారు సుధాకర్, విజయ భాస్కర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం 19 జనవరి 2026

# సికింద్రాబాద్‌లో 25న మున్నూరు కాపు డైరీ ఆవిష్కరణ

## -- విప్ ఆదీ శ్రీనివాస్‌కు ఆహ్వానం

సిరిసిల్ల, జనవరి 18 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన తెలంగాణ రాష్ట్ర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 25-01-2026 (ఆదివారం) నాడు సికింద్రాబాద్‌లోని శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్, సిక్ విలేజ్లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆదీ శ్రీనివాస్‌ని సంఘ నాయకులు సిరిసిల్లలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ రావు పటేల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మంగళరావు లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర కార్యదర్శులు ఇసంపల్లి వెంకన్న పటేల్, వారాల దేవయ్య పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం నర్సన్న పటేల్, కార్యనిర్వహణ కార్యదర్శులు కూర సురేష్ పటేల్, మీసం రాజన్న పటేల్, జిల్లా అధ్యక్షులు బొప్ప దేవన్న పటేల్, మాజీ అధ్యక్షులు దూమల శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమ రావు మాట్లాడుతూ, డైరీ ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సర్పంచ్?లను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## బానోత్ అర్జున్ బాబుకు ఓయూ డాక్టరేట్



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):తెలంగాణ ఉద్యమకారుడు, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి బానోత్ అర్జున్ బాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. ఓయూ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి పర్యవేక్షణలో "కంపేరేటివ్ స్టడీ ఆఫ్ ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్ షాపింగ్: ఏ కేస్ స్టడీ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ" అనే అంశంపై ఆయన చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఖమ్మం జిల్లా కస్నాతండాకు చెందిన అర్జున్ బాబు, మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివారు. డిగ్రీ వరకు ఖమ్మం జిల్లాలోనే చదివిన ప్రతిష్టాత్మక జేఎన్‌టీయూ యూనివర్సిటీలో వీదీూా సీటు సంపాదించారు. అనంతరం పట్టుదలతో చదివి ఓయూలో పీహెచ్?డీ సీటు సాధించిన అర్జున్ బాబు ఒకవైపు పరిశోధన కొనసాగిస్తూనే మరోవైపు తెలంగాణ విద్యార్థి ఉద్యమంలో మమేకమయ్యారు. విద్యార్థి దశ నుండే తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఆయన,

నిబద్ధత కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు (4080 కి.మీ) పూర్తిస్థాయిలో పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందారు. తన ఎదుగుదలకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, తల్లిదండ్రులకు మరియు గురువులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందుండటం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఆయనను ప్రశంసించారు.

## భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం



హైద్రాబాద్ (వాయిస్ టుడే): బీబీనగర్ లోని భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు శ్రీ ఆర్ కె హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె పల్లకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 130 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు బీబీనగర్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బిపి, షుగర్, దీవీణ ( ఎముకల దృఢత్వం ) మొదలగు పరీక్షలు నిర్వహించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజకుమార్ చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. తదనంతరం డాక్టర్ సలహా మేరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు భవిష్ డయాగ్నొస్టిక్ సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోలి నరసింహారెడ్డి ప్రారంభించారు. ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యం, డాక్టర్లు ఇలా తమ పట్టణానికి విచ్చేసి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ కన్సల్టేషన్ ఏర్పాటు చేసి వారికి అవసరం ఉన్న మందులను ఉచితంగా అందించడం చాలా మంచి విషయం అని , ఈ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు భవిష్ డయాగ్నస్టిక్స్ సెంటర్ యాజమాన్యాన్ని, శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా ఇప్పటివరకు 130 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి నిరంతరం ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్న డాక్టర్ చావా రాజ్ కుమార్ ని ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## గ్రామంలో విస్తృత పర్యటన ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పరిశీలన

### సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి బొమ్మనపల్లి సర్పంచ్ కొంకట మౌనిక

చిగురుమామిడి, డిసెంబర్ 18 (వాయిస్ టుడే) : గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. వార్డు సభ్యులతో కలిసి పలు వార్డుల్లో పర్యటించిన సర్పంచ్, గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి, కంది శంకర్, ఆదినారాయణలతో కలిసి 1వ వార్డు, 12వ వార్డులలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను పలకరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను గమనించి త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. గ్రామంలో చాలా కాలంగా పెండింగ్?లో ఉన్న ఆరోగ్య ఉపకేంద్ర స్థలాన్ని సర్పంచ్, పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. ఆరోగ్య ఉపకేంద్ర భవనం పూర్తికాకపోవడం వల్ల గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపకేంద్ర భవనం త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం గ్రామంలోని వాటర్ ట్యాంక్?ను, అలాగే చెరువు సమీపంలో ఉన్న మంచినీటి బావిని పరిశీలించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా త్రాగునీరు అందేలా ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు, వైద్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని సర్పంచ్ కొంకట మౌనిక స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రజల సహకారంతోనే బొమ్మనపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల పర్యటనతో గ్రామ ప్రజల్లో నూతన ఉత్సాహం కనిపించిందని స్థానికులు తెలిపారు.



## నందమూరి తారక రామారావు వర్ధంతి

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : ప్రపంచానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన మొట్టమొదటి వ్యక్తి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలిపినటువంటి గొప్ప మహనీయుడు యుగపురుషుడు జతెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అని ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రేగు బాల నరసయ్య కొనియాడారు యాదగిరిగుట్ట పట్టణ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది తదనంతరం మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప సంఘసంస్కర్త సంక్షేమాన్ని పేదవాడి ఇంటి గడప ముందు నిలిపిన గొప్ప నాయకుడు కేంద్ర ప్రభుత్వం తెలుగు వారినీ అవమానకరంగా చూస్తున్న సందర్భంలో తెలుగువారి ఆత్మగౌరవం పేరిట తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి కేంద్రంలో ఎన్నో సంకీర్ణ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించినటువంటి గొప్ప రాజకీయ నాయకుడని ఎన్టీఆర్ వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేయడం జరిగింది రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్ సీనియర్ నాయకులు ఒదిగలా బిక్షపతి దుర్గ పత్తి కృష్ణ శేషగిరిరావు సుంచు యాదగిరి కోల వెంకటేష్ శివరాత్రి కిష్టయ్య రాజాసింగ్ భూపతి తదితరులు పాల్గొన్నారు..

## ఐ టి బి పి ఉద్యోగం పొందిన చారికి ఘన సన్మానం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 18: బోయినపల్లి విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఉదారి నరసింహ చారీ ఆద్వర్యం లో బ్రహ్మకంటి శివ చారీ కి ఐటీ బీపీ ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ గా సెలెక్ట్ అయినందుకు గాను శాల్వా తో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా చారి మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పోలీసు గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్ర మం లో మండల అధ్యక్షుడు. వుదారి నరసింహ చారీ,మండల ప్రధాన కార్యదర్శి పాలో జు జగదీశ్వర చారీ ,కోశాధికారి బోగో జు గంగాధర్ చారీ,జిల్లా ఉపాధ్యక్షుడు బోగోజు ఆంజనేయులు ,మండల ఉపద్య క్షుడు నరసిం గోజు నాగ భూషణం, ముఖ్య సలహా దారు లు బొగో జు బూమయ్యా,మోగులో జు లక్ష్మి రాజం,కర్యవర్ సభ్యులు ఎదులాపురం ప్రభాకర్,కైతోజు మల్లేశం,ఉదరి రమేష్,బూరుగుపల్లి నరేష్, భోగో జు ప్రసాద్, బొగో జు శే ఖర్,రాజురి కిరణ్,నాగ సముద్రం లక్ష్మణ్,మోగులోజి లచ్చయ,మొగులో జి రమేష్,ఆంజనేయులు, కుంబోజు లక్ష్మణ్,వేణు,సంకోజు సత్తయ్య,సంగెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన తెలంగాణ మున్నూరుకాపు సంఘం నాయకులు



కరీంనగర్,జనవరి18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమ మహోత్సవానికి రావాల్సిందిగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నురాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుటంపురుషోత్తం రావు ఆహ్వానించారు. అనంతరం ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా వారికి ఆహ్వాన పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుటంపురుషోత్తం రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కోసం మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఆహ్వానించామన్నారు. ఈనెల 25వ తేదీన సికింద్రాబాద్లో డైరీ ఆవిష్కరణ కార్యక్రమం తోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు సర్పంచ్ లను, సన్మానించనున్నట్టు తెలిపారు. బహుజనుల రాజ్యాధికారం కోసం కాపులందరూ కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం రావు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఈసంపల్లి వెంకన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు మంగళారపు లక్ష్మణ్,జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ,రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, నాయకులు కూరగాయల తిరుపతి, కర్ర సూర్య శేఖర్,మిడిదొడ్డి నవీన్ నాయకురాలు కన్జర్ల రేణుక పాల్గొన్నారు.



## భారత కేంద్ర సాయుధ పోలీస్ బలగాలకు ఎంపిక అయిన బోయినపల్లి యువకుడు

### ఘనంగా సన్మానించిన సర్పంచ్ నల్లమోహన్

### దేశం కోసం పని చేయటం దేశ పౌరుడి మొదటి భాద్యత: సర్పంచ్ నల్లమోహన్

బోయినపల్లి జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన బ్రహ్మ కంటి శివ చారి కేంద్ర బలగాలు అయిన ఎస్ ఎస్ బి కి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీలో సర్పంచ్ తో పాటు పలువురు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమోహన్ మాట్లాడుతూ దేశ సేవ కు ముందుకు రావటం దేశ పౌరుని ప్రథమ కర్తవ్యం అని ఉద్యోగాలు పొందిన యువకులు చాలా కష్టపడి ఉద్యోగం పొందారు అని, యువతకు నా వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, నాయకులు మెరుపుల జలంధర్, మెరుపుల గంగాధర్, వాసాలశ్రీనివాస్,వార్డు సభ్యులు ఎడపల్లి లచ్చయ్య, అమ్మిగల్ల గోపాల్, దూస శ్రీనివాస్, బొజ్జ నరేష్, బొడ్డు తిరుపతి,పిట్టల అశోక్ లు ఉన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేత బోయినపల్లి జట్టు



### జట్టును అభినందించిన సర్పంచ్ నల్లమోహన్

బోయినపల్లి జనవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి) : కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పర మల్యాల లో గ్రామంలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ లో జరిగిన ఫైనల్ లో బోయినపల్లి జట్టు ఘన విజయం సాధించింది ఈ టోర్నమెంట్ కు దాదాపు 44 టైన్లు అడగ ఫైనల్ లో.బోయినపల్లి జట్టు జయకేతనం ఎగరవేయడం జరిగింది. అట్టి ట్రోఫీ నీ బోయినపల్లి గ్రామపంచాయతీ నెఱ అంకితం చేస్తూ అట్టి ట్రోఫీ నీ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ నల్ల మోహన్ బోయినపల్లి టీమ్ కెప్టెన్ చౌదరి శ్రీధర్ యాదవ్ మరియు టీమ్ సభ్యులు అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా జట్టు సభ్యులను సర్పంచ్ అభినందించారు. సర్పంచ్ తో పాటు నాయకులు ఎడపల్లి బాబు జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు నా సహకారం ఎప్పటికీ ఉంటుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరుపుల జలంధర్ తో పాటు వార్డు సభ్యులు, ప్రజలు ఉన్నారు.

# కోదాడలో షాడో ఎమ్మెల్యేల పాలన

**అధికార పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్న టౌన్ సీ ఐ.**

**డబుల్ బెడ్ రూం ఇళ్ల లో సౌకర్యాలు కల్పించి లబ్దిదారులకు అందజేయాలి**

**కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలపై ప్రత్యక్ష పోరాటాలు చేస్తాం! పక్షపాత వైఖరి అవలంబిస్తున్న అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదు!**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్. హెచ్చరిక**



కోదాడ: జనవరి (వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా కోదాడ లో ఎమ్మెల్యే పద్మావతి ప్రజలకు అందుబాటులో ఉండకుండా టూరిస్ట్ లా వ్యహరిస్తున్నారని, దీనితో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు షాడో ఎమ్మెల్యేలుగా వ్యవహరిస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. ఆదివారం ఆయన కోదాడ పట్టణంలో ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పనులకు ప్రారంభం చేస్తూ ఎమ్మెల్యే కాలం గడుపుతున్నారని, కొత్తగా చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. అక్రమ కేసులు బనాయించి పోలీసులతో వేధించి పైశాషిక ఆనందం పొందుతున్నారని అన్నారు. సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో తమ పార్టీ కార్యకర్తలను రోజుల తరబడి నిర్బంధించి చిత్ర హింసలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇదే కేసులో కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ ను చిత్ర హింసలకు గురి చేస్తే అతడు మరణించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో అతడి చావుకు కారణమైన డీ ఎస్ పీ కు ప్రమోషన్ ఇచ్చారని, సంబంధం లేని సీ ఐ ను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు. కోదాడ పట్టణ సీ ఐ శివశంకర్ పూర్తిగా కాంగ్రెస్ తొత్తుగా మారాడని, గూండా లా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గం లో ఇసుక దందా నడిపిస్తున్న సీ ఐ ను ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలను అణగదొక్కడానికి, కాంగ్రెస్ నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి సీ ఐ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. ఆయన సీ ఐ గా ఉంటే కోదాడ లో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగవని, ఆయనను వెంటనే మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కోదాడ పట్టణంలో పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు తమ హయాంలో నిర్మించి లబ్దిదారులకు ఇచ్చామని , ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అక్కడ మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. తమ హయాంలో ఎంపిక చేసిన లబ్ధిదారులను ఆ ఇళ్లలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. లబ్ధిదారులలో అనర్హులు ఉంటే వారికి నోటీసులు ఇచ్చి వారిని తొలగించి మిగిలిన వారికి ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కోదాడ ఆర్ డీ వో వైఖరి సరిగా లేదని, ఈ విషయం అడిగేందుకు వెళితే ఆయన వారిపై లాఠీ ఛార్జ్ చూపిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి లబ్దిదారులకు న్యాయం జరిగేలా ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. చెరువు పక్కన గత కొన్ని దశాబ్దాలుగా నివసించేవారికి గ్రీన్ ట్రిబ్యునల్ పేరుతో నోటీసులు వస్తే అక్కడ ఇల్లు నిర్మించుకున్న వారు భయాందోళనలకు గురి అవుతున్నారని అన్నారు. టీము వారిని పరామర్శించి ధైర్యం చెప్పిన తరువాత ఎమ్మెల్యే పరామర్శకు వచ్చారని ఆయన అన్నారు. ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం వారిని ఖాళీ చేయిస్తే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. బాధితులకు న్యాయపరంగా తమ పార్టీ ఆధ్వర్యంలో సహాయం అందిస్తామని తెలిపారు. కోదాడ మున్సిపాలిటీ లో అంతులేని అవినీతి జరుగుతున్నదని ఆయన అన్నారు. కార్యాలయం మార్పు చేసినందుకు కేవలం ట్రాన్స్పోర్ట్ కు 25 లక్షలు బిల్లులు డ్రా చేసిన అడిగే వారులేరన్నారు. కార్యాలయ మార్చడం లో కోటి రూపాయల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి జరిగిన అభివృద్ధిపై తాను బహిరంగ చర్చకు సిద్ధమని, ఈ విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేదా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు బహిరంగ చర్చకు వస్తానంటే తాను చర్చకు సిద్ధమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఇకపై ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీం, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, నాయకులు కోలా ఉపేందర్ రావు, తొగరు రమేష్, సంగిశెట్టి గోపాల్, జానకి రామాచారి, తాళ్లూరు శ్రీను, శెట్టి సురేష్, భాగ్యమ్మ, సురేష్ ప్రసాద్, పల్లా నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా రైతులకు పంపు మోటర్లు అందుజేత



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18 : లక్ష్మీదేవిపల్లి మండలం కొత్త చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు వాటర్ చెండుపథకం ద్వారా గ్రామ రైతులైన జయ పుల్లయ్య,వజ్ర రమేష్ ,పాయం అరుణ,జయప్రశాంత్,కురున వీరలక్ష్మి,జోగా శ్రావణి,పాయం చంటి జొగ రవి,జొగ రామయ్య, పాయం పుష్ప బాయి, బిజ్జా స్వరూప, సబ్సిడీ ద్వారా మోటార్స్ పంపు ఇంజన్లు సర్పంచ్ ఫాయం అరుణ చేతుల మీదగా పదిమంది రైతులకు ఇవ్వడం జరిగింది. సర్పంచి పాయం అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే పథకాలు,సబ్సిడీలు,రైతులకు తప్పకుండా అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాయం లక్ష్మీనరసు, రాయం రమేష్, జొగ పుల్లయ్య, వజ్జ రమేష్,కుంజరాద,తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్య రహిత సమాజమే నా ధ్యేయం

**సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్**

వేములపల్లి జనవరి 19( వాయిస్ టుడే ): అనారోగ్య రహిత సమాజమే ధ్యేయంగా పనిచేస్తానని సర్పంచ్ అన్నారు. ఆదివారం గ్రామంలో దోమల మందు నివారణ కోసం దోమల మందును వీధి వీధిలో స్ప్రే ప్రారంభం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య యాదవ్, వార్డ్ నెంబర్లు మాతంగి సుధీర్, మల్లికంటి నవీన రమేష్, జడ మహేశ్వరి సైదులు గ్రామ ప్రజలు తోట అశోక్, పగడాల చందు , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా రామేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్న ప్రసాదం చేసిన దప్పూర్ సంగమేష్**



ఝరాసంగం జనవరి 18 (వాయిస్ టుడే ) : ఝరాసంగం మండల పరిధిలోని కొల్లూరు రామేశ్వరుని ఆలయంలో అమావాస్య సందర్భంగా అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు పూజారులు టేకుర్ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సంగమేష్ దంపతులు అన్నప్రసాద ఏర్పాటు చేశారు. పూజలు అనంతరం అతిథులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సునీతా హన్మంత్ రావు పాటిల్, మాజీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, గ్రామ అధ్యక్షులు దప్పూర్ సంగమేష్, సర్పంచ్ చింతల్ గట్టు శివరాజ్, యువ నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్ ఆలయ కమిటీ చైర్మన్ రాజేందర్ వివిధ గ్రామాల సర్పంచ్ లు నాయకులు ఆలయ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్వప్రయోజనాల కోసమే సస్పెండ్ నాటకం

**కాంగ్రెస్ బహిష్కృత నేతలు పిల్లుట్ల బక్కయ్య,కట్టా వెంకట్ రెడ్డి, కోదూరు వెంకన్న**



మాడ్గులపల్లి 19 జనవరి(వాయిస్ టుడే): తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నాయకులు పిల్లుట్ల బక్కయ్య, కట్టా వెంకటరెడ్డి, కోదూరు వెంకన్న, లు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో కర్ణం లింగయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో మాడ్గులపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనకు పోటీ చేసే అవకాశంకల్పించగా మంత్రి నిర్ణయానికి విరుద్ధంగా ప్రస్తుత సర్పంచ్ ఆరూరి నరేష్ నామినేషన్ వేయడం జరిగింద ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాను పోటీ నుండి వైదొలికి అరూరి నరేష్కు సంపూర్ణ మద్దతు ప్రకటించడమేకాకుండా వ్యక్తిగతంగా రూ .లక్ష రూపాయలు ఖర్చు చేసిగెలిపించడంజరిగిందన్నారు. ఓడ ఎక్కినంత సేపు ఓడ మల్లయ్య, ఓడ దిగాక బోడ మల్లయ్య అన్న చందంగా స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్ ల ప్రవర్తన ఉందని పిల్లుట్ల బక్కయ్య ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భం గా పార్టీ ఇచ్చిన డబ్బులను కొందరు తమ వద్దనేఉంచుకొని కాలయాపన చేస్తుండగా లెక్కలు చెప్పమని ప్రశ్నించి నందుకే పొమ్మనలేక పొగబెట్టినట్లుతమపై సస్పెండ్ నాటకం ఆడుతున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థి పార్టీకి మద్దతు తెలిపి ఓట్లు వేయించిన నాయకులపై ఎందుకు చర్య తీసుకోలేదో సమాధానం చెప్పాలనిఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలకు కట్టుబడి ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమపై కావాలనే కొందరు స్వార్ధపరులు జట్టుగా ఏర్పడి తమకు కోరగాని కొయ్యగా మారామనే నేపంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించడం అనైతికమన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశామనే ఆరోపణలను ఖండించారు. దమ్ముంటే తమపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి తమను సస్పెండ్ చేసే అధికారం ఎవరికి లేదన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటే ఆ పార్టీలోకి మారే మండల కేంద్రానికి చెందిన కట్టా సిద్ధార్థ రెడ్డి పన్నిన కుట్రలో భాగమే కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే నాయకుల ను బహిష్కరించడం అన్నారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి తమను బహిష్కరిస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

**25న భాగ్యనగరానకి తరలిరండి: ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 18: తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. సమాజంలో సగభాగమునకు పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని, లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నేటి పరిస్థితులలో స్వేచ్ఛ,సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం,నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి కే రమణ చెన్నూరి వెంకటరమణ సుశీల ఎస్ కే చోటిమా కనక డి నాగలక్ష్మి సరోజినీ సిహెచ్ ధనలక్ష్మి ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు.

## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు 12 కేసులు నమోదు

**తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్**



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 18: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.



## క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభం

**గెలుపోటములు సహజమే: సర్పంచ్ ది కొండ భూమేష్**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-18 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం ఐత్రాజ్ పల్లి గ్రామంలో అండర్ పద్నాలుగు సంవత్సరాల పిల్లలకు క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి క్రికెట్ పోటీలలో విన్నర్ గా కెప్టెన్ అశ్విత్ టీం, రన్నర్ గా కెప్టెన్ హరిచరణ్ టీం, కెప్టెన్ జయరాజు టీం మూడో ప్లేస్ లో గెలుపొందారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ క్రికెట్లో గెలుపొందిన వారికి కప్ లు షీల్డ్, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దీకొండ భూమేష్ మాట్లాడుతూ, ఆటల పోటీలలో గెలుపోటములు సహజంగా తీసుకోవాలన్నారు. ముందు ముందు మంచిగా ప్రాక్టీస్ చేయాలని క్రీడలలో యువత రాణించాలని కోరారు. క్రీడలు శారీరకంగా మానసికంగా ఆరోగ్యానికి ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల కొండయ్య పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం

**- టీడీపీ పట్టణ అధ్యక్షులు తోట వెంకటేష్**




సుల్తానాబాద్, జనవరి-18 వాయిస్ టుడే: స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో పేద ప్రజల కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ప్రభుత్వ సుల్తానాబాద్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట వెంకటేష్ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ముప్పై ఒకటవ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు కార్యకర్తలకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట వెంకటేష్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు కేవలం తొమ్మిది నెలల సమయంలోనే పార్టీని ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని స్థాపించాడని, బీసీలకు అవకాశాలు ఇచ్చి రాజకీయ భిక్ష పెట్టిన మహానేత అంటూ కొనియాడారు.




## ఆర్‌పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ రన్నర్, విన్నర్ బహుమతుల అందజేత

### జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం జనవరి 18 (వాయిస్ టుడే): జహీరాబాద్ మండలం రాయిపల్లి డి గ్రామంలో నిర్వహించిన ఆర్‌పీఎల్ (RPL) క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డితో పాటు సర్పంచ్‌లు మచ్చేందర్, శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ భీమ్‌రావ్ నాయక్, మల్లికార్జున్, శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.



## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూర్ నగర్ జనవరి 18 టవాయిస్ టుడే (ప్రతినిధి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో హుజూర్ నగర్ సర్వారం ఆటోలు నడిపే ఆటో యూనియన్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది యూనియన్ అధ్యక్షులుగా,పార్ధబోయిన వీరయ్య, ఉపాధ్యక్షులుగా బత్తుల నాగరాజు, కోశాధికారిగా, బరిగెల వీరబాబు గౌరవ సలహాదారులుగా పేరుపంగు వెంకన్నను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ యువజన నేతల విస్తృత స్థాయి సమావేశం

కరీంనగర్,జనవరి18(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కృపాసాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కో - ఇంచార్జ్ రోష్ని జైస్వాల్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ పడాల రాహుల్ పాల్గొని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం మరియు ఓట్ చోరీ, జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును మార్చే విధంగా బిజెపి మోడీ సర్కార్ చేస్తున్న కుట్రను ప్రజలకు తెలియజేయాల్సిందిగా కోరుతూవిత్ ఐవైసి యాప్ మరియు పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జి కొమ్ము జోహార్, రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్,జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, జిల్లా, నియోజకవర్గం,మండల యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన అవసరం

### సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు తప్పనిసరి సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి

చిగురుమామిడి, జనవరి 18 (వాయిస్ టుడే): సైబర్ నేరాలపై సరైన అవగాహన లేకపోవడం వల్లే అనేక మంది ప్రజలు మోసాలకు గురవుతున్నారని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని రామంచ గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో ఆర్బిఐ వీడ్స్ (ఎశీశ్రీబత్ఝతీఎ ×త్వస్త్రతీఖ్వఎ ణవజవశ్రీశీజూఎవత్ నాశీఆఱవ్ఎ -- ఎ×ణూ) ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక అక్షరాస్యత, సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వివిధ కారణాల వల్ల ఇప్పటికీ అనేక పొదుపు ఖాతాలు క్లెయిమ్ చేయకుండా ఉండిపోతున్నాయని, అటువంటి ఖాతాల వివరాలను తెలుసుకొని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎంఎస్?బీవై (ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన), పీఎం జేజేబీవై (ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) వంటి పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా పొందాలని కోరారు. ప్రస్తుతం విస్తరిస్తున్న ఆన్?లైన్ బెట్టింగ్ యాప్?లు, నకిలీ లింకులు, ఫోన్ కాల్ మోసాలు వంటి సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఎలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్?కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉపసర్పంచ్ గీట్ల తిరుపతి రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే విడిసి కౌన్సిలర్లు సురేందర్, వినయ్, నితిన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇటువంటి అవగాహన సదస్సులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# పేదల కలల సాకారమే కాంగ్రెస్ పాలన లక్ష్యం!

### - ఇరవై కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ అభివృద్ధి

### - చింతకుంట విజయరమణారావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-18 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పది పన్నెండు వార్డుల లో ఆదివారం ఇరవై మూడు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజలు నిర్వహించిన అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు,ముందుగా పది పన్నెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, దున్నపోతుల లలిత రాజయ్య మధు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావు కు గజ మాలతో ఘన స్వాగతం పలుకగా అమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ అభివృద్ధిని మరిచి పాలన కొనసాగించిందని సుల్తానాబాద్ పట్టణాన్ని భ్రష్టు పట్టించి ఇక్కడి పాత తాలూకా కార్యాలయాలను సైతం తరలించకపోయిన ప్రభుత్వం బిఆరచవతీతీచస్ ప్రభుత్వం అన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం కోట్లాది రూపాయలతో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని నియోజకవర్గంలో బస్సు డిపోను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంతొమ్మిది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని తాము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు అందించామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాల కాలంలోనే ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామని సూచించారు. దేశంలోనే ఐదు లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. ప్రజలకు సన్న బియ్యం అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో క్రయ విక్రయాలు సాగించకుండా అసంపూర్తిగా ఉన్న భూమిని 909 /1 909/2 రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చామని పేర్కొన్నారు. ఇక్కడినుండి తరలించుకుపోయిన కార్యాలయాలను తిరిగి తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో ఆర్ అండ్ బి ని ఎనిమిది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తామన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అత్యంత ఆధునికరంగా సుందరీ కరణ నగరంగా అభివృద్ధి పరచమన్నారు. గతంలో ఐదుసార్లు టిఆరస్ పార్టీకి ఓట్లు వేసిన పాపానికి సుల్తానాబాద్ ను భ్రష్టు పట్టించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే సంక్షేమ కార్యక్రమాలలో దూసుకు పోయామని తెలిపారు. మరో మూడు సంవత్సరాలు కాలం ఉందని అప్పటి వరకు ఇందిరమ్మ ఇల్లు ప్రతి ఒక్క నిరుపేదకు అందించి తీరుతామని తధనంతరం ఇల్లు కట్టుకునే లబ్ధిదారుల కోసం వెతకాల్సిన పరిస్థితిలు నెలకొంటాయన్నారు. మరో ఐదు సంవత్సరాలు కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా అండగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ విజయడంకా మోగించిందని హైదరాబాద్ ఉప ఎన్నికలలో సైతం అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ విజయ ఢంకా మోగించిందన్నారు. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుఎనభై శాతం విజయం సాధించి తీరుతారని పేర్కొన్నారు. టిఆరచవతీతీచస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు వేసి విజయకేతనం ఎగురవేయాలని సూచించారు. స్థానిక చేనేత సహకార సంఘానికి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడుతున్న అన్నారు. . అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారుల ప్రొసీడింగ్ అందించారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో అభివృద్ధి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, దేవాలయం చైర్మన్ మురళీధర్,ఉట్ల వర ప్రదీప్ ఓదెల దేవాలయం

డైరెక్టర్ సామల యమున, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు ధన్ నాయక్ శ్రీనివాసరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ అమిరి శెట్టి రాజలింగం అమిరి శెట్టి తిరుపతి మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీ గిరి శ్రీనివాస్ పల్లా సురేష్ , బిరుదు కృష్ణ చింతల రాజు తోర్రి కొండ ప్రభాకర్ నన్ను అభినవ్ గౌడ్ నోముల శ్రీనివాసరెడ్డి గరిగే శ్రీనివాస్ న్యాతరి దేవేందర్ అరేపల్లి కిరణ్ మూల సత్యం గాజుల అరుణ్ దున్నపోతుల మధు దున్నపోతుల లలిత, మేంగాని శ్రీనివాస్ అమిరి శెట్టి రాకేష్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు..

## నగర అభివృద్ధి చూసి ప్రజలు ఓటు వేయాలి

### మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్,జనవరి18(వాయిస్ టుడే): నగరంలో గత 6 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ నాయకుల కళ్ళకు కనబడటం లేదని బీజేపి నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మండి పడ్డారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి రోజు నగరంలో తిరుగుతున్న రోడ్లు కనబడటం లేదు. వెలుగులు జిమ్ముతున్న వీది దీపాలు కనబడటం లేదు.ప్రజలకు ఆహ్లాదం కోసం అందంగా తీర్చిదిద్దిన పార్కులు కనిపించడం లేదు.ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాకులు ఓపెన్ జిమ్ములు కనబడటం లేదు.నగర సుంధరీకరణలో అభివృద్ధి చేసిన హైలాండ్ జంక్షన్లు కనబడటం లేదు.ట్రాఫిక్ క్రమబద్దీకరణ కోసం అభివృద్ధి చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్,నిఘా నేత్రాలు కనబడం లేదు. ప్రజల దాహం తీర్చే ప్రతి రోజు మంచి నీరు, 24/7 గంటల మంచి నీరు సరఫరా కనబడటం లేదు,కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా ఏర్పాటు చేసి విడిఎంలు,సీసీ కెమెరాలు,పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ కనబడటం లేదు.బీజేపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం గత 6 సంవత్సరాల్లో దాదాపుగా 1000 కోట్ల రూపాయల నిధులు తీసుక రావడంజరిగిందన్నారు.అంతే కాకుండా రైల్వే ఓవర్ బ్రిడ్జితో పాటు ఇతరత్ర అభివృద్ధి పనులకు కూడ మరో 200 కోట్లను తీసుక రావడం జరిగిందన్నారు.కళ్ల ముందు జరిగిన అభివృద్ధిని చూడలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా ఒక నయా పైసా నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం తీస్కురాకపోవడం వారి చేతగాని తనానికి నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికి భారతీయ జనతా పార్టీ,బండి సంజయ్ పై అనవసరపు ఆరోపణలు చేస్తున్నారు అన్నారు.నగరంలో ఏం అభివృద్ధి చేసి ప్రజలను ఓటు అడుగుతారో.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.మీరు అవాస్తవాలు,అబద్దాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేసినా కరీంనగర్ నగర ప్రజలు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీకి ఓట్లు వేసి మేయర్ పీఠాన్ని అప్పగించేందుకు సిద్దంగా ఉన్నారనేది వాస్తవం అన్నారు.నగరంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ ఎన్నికల్లో వస్తున్న విజయాన్ని తట్టుకోలేక అనవసరపు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మీకు దమ్ముంటే కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట ముఖ్యమంత్రి నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసిరారు.జరిగిన అభివృద్ధిపై అనవసర ఆరోపణలు చేస్తూ,రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా బుద్ది చెప్పడం ఖాయం అన్నారు.



# "వీబీ- జీ రామ్ జీ చట్టం " మెరుగైన ఫలితాలే లక్ష్యంగా మోది సర్కార్ చేపట్టిన దిద్దుబాటు చర్య

### కనీస వేతనాలకు పూర్తి రక్షణతో 'వీబీ- జీ రామ్ జీ' చట్టం

### చట్టం పై దుష్ప్రచారం, అసత్య ప్రచారాలు. అనవసర రాద్ధాంతం.

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి




కరీంనగర్,జనవరి18(వాయిస్ టుడే): వీబీ-జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణ లభిస్తుందని, పాత ఎంజీఎనచవతీతీచర్జీఏ చట్టాన్ని 'వీబీ- జీ రామ్ జీ' చట్టం నీరుగార్చడం లేదని,మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది అని,వికసిత్? భారత్? గ్యారంటీ ఫర్? రోజ్?గార్,ఆజీవికా మిషన్?(గ్రామీణ)" చట్టంపై కాంగ్రెస్,ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు ,అసత్య ప్రచారాలను నమ్మవద్దని ,వీ బీ జి రామ్ జీ చట్టంలోని వాస్తవాలను ప్రజలందరూ గ్రహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ కుమార్ బోనేటి అన్నారు.బిజెపి జిల్లా శాఖ,ప్రోగ్రాం కో జిల్లా కన్వీనర్ కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్లోని రైకుర్తిలో గల వీ బీ--జి రామ్ జీ చట్టం 2025 జిల్లా కార్యాలశాల ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 'వికసిత భారత్'గా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా 2047 నాటికి ఆ లక్ష్యాన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ- జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు.జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామపంచాయతీలను అనుసంధానించడం ద్వారా ఉపాధి కల్పనలోనూ,సుస్థిర - సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ- జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు.కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు.కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం,గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ- జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగు పడుతుందన్నారు.

పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు.ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, భారత్ నేడు వ్యవసాయ రంగంలో శ్రామికుల కొరతను ఎదుర్కొంటోందని తెలిపారు.వ్యవసాయం, అనుబంధ గ్రామీణ కార్యకలాపాల్లో కార్మికులను తిరిగి భాగస్వాములను చేయడం ద్వారా కొత్త చట్టం ఈ సమస్యను పరిష్కరిస్తుందన్నారు. వీబీ- జీ రామ్ జీ చట్టంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు.పథకాలు కేంద్రస్థాయిలో మాత్రమే రూపొందిస్తారని పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయని,అయితే వాస్తవం ఏమిటంటే గ్రామపంచాయతీ, గ్రామసభ స్వయంగా తమ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తాయని,గ్రామంలో ఎలాంటి పనులు చేయాలో నిర్ణయిస్తాయన్నారు.వికసిత గ్రామాలు, గ్రామ స్వరాజ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని ప్రతి గ్రామానికి తీసుకు వెళ్లడానికి ఈ చట్టం ఒక బలమైన సాధనం అన్నారు.ఈ చట్టంపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం సిగ్గుచేటన్నారు.ప్రజలకు మేలు జరిగే విషయాలు,అంశాలు కాంగ్రెస్ కు నచ్చకనే వీబీ- జీ రామ్ జీ'చట్టంపై దుష్ప్రచారం, అసత్య ప్రచారాలు,అనవసర రాద్ధాంతం చేస్తుందని ఆయన మండిపడ్డారు.చట్టంపై ఎలాంటి అపోహలు ఆందోళనలకు ప్రజలు గురికాకుండా, వాస్తవ విషయాలను గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి , కన్నబోయిన ఓదెలు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరాచారి ,గుర్రాల వెంకట్ రెడ్డి,ఆకుల రాజేందర్, రాష్ట,జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, ప్రోగ్రాం కన్వీనర్లు కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఏడవ క్రీడా వార్షికోత్సవం

## పాల్గొన్న గ్రేటర్ మున్సిపల్ కమీషనర్

హనుమకొండ, వాయిస్ టుడే: వరంగల్ లోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో 7వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ విద్యా విషయాలకే కాకుండా క్రీడలను కూడా అంతే స్థాయిలో ప్రోత్సహించాలన్నారు. చదువు,కెరీర్?తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె తెలియజేశారు. అదే విధంగా ఇటీవల భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ గెలిచిన రోజు మనం చూశామన్నారు. మన దేశ చరిత్రలో ఇంతవరకు మహిళల క్రికెట్?కు ఇంతటి స్పందన రావడం ఎప్పుడూ జరగలేదన్నారు. అది నిజంగా గర్వించదగ్గ క్షణం అని.. పురుషుల ఆధిపత్యంగా భావించే క్రీడల్లో మహిళలు ముందుకు వచ్చి తమ సత్తాను చాటుకుని, దేశానికి గర్వకారణంగా నిలిచారనీ కొనియాడారు. మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహదము చేస్తాయని,విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో కూడా పాల్గొని అన్ని రంగాలలో రాణించాలని కమిషనర్ తెలిపారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్.సరిత రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన ప్రణాళికలు,వాటి ప్రగతి,అమలు చేస్తున్న విధానాలను గురించి తెలుపుతూ రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అలాగే హెచ్.పి.ఎస్ సొసైటీ కి చెందిన కార్య వర్గ సభ్యులు అపనేందర్ బాబు,హేమంత్ జలాన్,రామంతాపూర్ ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి,క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ విద్యా సంవత్సరమునకు (2025-26 ) క్రీడలలో రాణించిన నాగార్జున బృందము వారికి ఓవరాల్ ఛాంపియన్ షిప్ అవార్డును గెలుచుకున్నారు. రెండవ స్థానం నలంద హౌస్ నిలించింది. ఈ కార్యక్రమంలో నాగార్జున హౌస్ మాస్టర్ చంద్రమౌళి,తక్షశిల హౌస్ మాస్టర్ రాజ్ కుమార్,నలంద హౌస్ మాస్టర్ సంతోష్,విజయనగర హౌస్ మాస్టర్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు మహ్మద్ ఆసిఫ్ ఇక్బాల్, రీయాజ్, విద్యార్థి నాయకులు వివేక్,వర్షిత, నిహారిక, శ్రేష్ఠ,హాన్స్ రాజ్, హర్ష గీతిక, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.





## తెలుగువారిని అభివృద్ధి దిశగా నడిపించిన వ్యక్తి ఎన్టీఆర్

### ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి..

### కాజీపేటలో టిడిపి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు.

కాజీపేట, వాయిస్ టుడే: తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయంగా తెలుగువారిని అభివృద్ధి దిశగా నడిపించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు తెలిపారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కాజీపేటలోని వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి టిటిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ప్రపంచ నలుమూలల తెలుగువారికి ఒక కీర్తిని తెచ్చి పెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనని,పటేల్ పట్వారి వ్యవస్థను రూపుమాపి ప్రజా వ్యవస్థను సృష్టించిన మహనీయుడు ఎన్టీఆర్ అని,మండల వ్యవస్థను ప్రజలకు అందుబాటులో తెచ్చిన ఘనుడు అని..పురుషులతో పాటు మహిళలకు కూడా ఆస్తిలో సగం వాటాను వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేసారు. ఆయన సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలని,ఎన్టీఆర్ జయంతి,వర్ధంతిలను ప్రభుత్వమే నిర్వహించాలని ఈ సందర్భంగా అర్షనపల్లి విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు. అనంతరం పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు తో పాటు పార్లమెంట్ నాయకులు కలమాల మహేందర్,సరస్వతి,మద్దెల కళావతి,బర్ల యాకుబ్,అనిశెట్టి సతీష్,రవీందర్ గుప్తా,బైరపాక ప్రభాకర్,మారగోని విజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## వినియోగదారుల ప్రతినిధులు ఎన్నికలలో పోటీ చేయాలి

### దక్షిణ రాష్ట్రాల సంఖ్య సెక్రటరీ డా మొగలిచర్ల సుదర్శన్

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 18 : వినియోగదారుల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, పత్రికారంగ పూర్వ ప్రతినిధులు, సామాజిక చైతన్య సేవా తదితర స్వచంద ,ప్రజా సంఘాల ప్రతినిధులతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే స్థానిక ప్రభుత్వాల ఎన్నికల నేపథ్యం లో "ప్రజాస్వామ్యం" యొక్క నిర్వచనం, దానిపట్ల మనకున్న బాధ్యత పై విస్తృత ప్రచారం చెయ్యాలని, ప్రజల భాగస్వామ్యం లేని ప్రజాస్వామ్యం పేరిట జరుగుతున్న కష్టాలు నష్టాలు ఓటు వినియోగం బాధ్యతారాహిత్యంగా జరిగితే ఎదుర్కొంటున్న తీవ్ర పరిణామాల పై ఓటు వినియోగదారులను చైతన్య పరిచి ప్రజలనుండి స్వచ్ఛందంగా సేవకులు ముందుకొచ్చి ప్రజాప్రతినిధులుగా నిలబడే వాతావరణానికి మార్గం సుగమం చేసే బాధ్యతను వినియోగ సంఘాల ప్రతినిధులు తీసుకోవాలని దక్షిణాది రాష్ట్రాల సంఖ్య సెక్రటరీ జనరల్ మొగిలిచెర్ల సుదర్శన్ సూచించారు. సోమవారం శివనగర్ లోని సమాఖ్య కార్యాలయం లో జరిగిన ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్ అలాగే వరంగల్ సమాఖ్య ప్రతినిధులు ,మహిళా సమాఖ్య సభ్యుల సమావేశం లో పాల్గొని అయన మాట్లాడారు. ఏ. ఐ. సి. డబ్ల్యూ. సి అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ బార్ అసోసియేషన్ సభ్యులు ఆర్.ఆనంద రావు , బండి అనిల్ కుమార్, విశ్రాంత నీటిపారుదల ఇంజినీర్ డి.లక్ష్మీనారాయణ, ఫార్మసీ అడ్వాయిజర్ టి.ఎల్.యన్ స్వామి మహిళ సమాఖ్య రాష్ట్ర బాధ్యులు బి మీనా నిజామాబాద్ సమాఖ్య ప్రవీణ్ కుమార్,కరీంనగర్ సమాఖ్య శ్రీధర్ రెడ్డి, నర్సంపేట సమాఖ్య నాగార్జున, మహబూబాబాద్ సమాఖ్య ఫజల్ ఆలీ తదితరులు పాల్గొన్న ఈ సమావేశం స్వయంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజకీయ ప్రమేయం లేని ప్రజల భాగస్వామ్యం తో ఎన్నికల్లో ప్రతినిధులుగా నిలబడే అంశాని విస్తృతస్థాయి లో పరిశీలించాలని ,తద్వారా "ప్రజలచేత,ప్రజల వలన, ప్రజల కొరకు" అనే ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని బలపరచాలని తీర్మానించింది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం



తొర్రూరు, జనవరి 18 వాయిస్ టుడే : తొర్రూర్ మండలంగుర్తూరు గ్రామానికి చెందిన స్వర్ణకార కార్మికుడు మునిగంటి నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఉపాధి కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్నాడు. బాధితుడికి తొర్రూర్ మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో రూ . 22వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తొర్రూర్ మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మామిండ్లపల్లి నగేష్ మాట్లాడుతూ సంఘంలో ఉన్న సభ్యులు ఎవ్వరికి ఆపద వచ్చిన సంఘం తరఫున అన్ని విధాల ఆదుకుంటామని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అలాగే గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగరాజు చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేసే విధంగా కృషి చేయాలన్నారు. ఆర్థిక సాయం చేయాలనుకున్న వారు ఫోన్ పే ఽ గూగుల్ పే: 9849060776 నంబర్ కు పంపగలరు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు తంగళ్ళపల్లి విష్ణు, ఉపాధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్, ఇటికేల శ్యాంమ్ సుందర్, ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న, కోశాధికారి పోలోజు బిక్షపతి, ఇటికేల రాధాకృష్ణ,ఇటికెల వేణు, ఎం. రాహుల్, పెందోట కిషన్, అశోక్, రామక్రిష్ణ, రోజా, 3వ వార్డు సభ్యులు బొమ్మగాని వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 21న వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం



తొర్రూరు, జనవరి 18 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణంలోని శివాలయం ప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద ఈనెల 21వ తేదీ వాసవి మాత అమ్మవారి ఆత్మహత్పర దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు దేవస్థానం కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ ఉప్పల నాగేశ్వరరావు కోశాధికారి బోనగిరి శంకర్ లు ఆదివారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం కార్యక్రమాలు ఉదయం 8.00 గంటలకు అభిషేకము, 11.00 గం నుండి వాసవి కన్యకా పరమేశ్వరి హోమములు, మధ్యాహ్నం 1.00 గంట నుండి తీర్థ ప్రసాద వినియోగము అన్న ప్రసాద వితరణ జరుగుతాయని, ఉదయం హోమంలో పాల్గొనే వారు ముందుగా కమిటీని సంప్రదించాలన్నారు. సాయంత్రం 5.30 గంటల నుండి 7.00 గంటల వరకు లలిత సహస్ర పారాయణము వడిబియ్యం కార్యక్రమం జరుగు ఉందని ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర దేవస్థానం కమిటీ బాధ్యులు కోరారు.



## మంత్రి, సీఎస్‌లను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

హనుమకొండ, వాయిస్ టుడే: ములుగు జిల్లా మేడారంలో ఆదివారం జరిగిన కేబినెట్ సమావేశానికి పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మార్గమధ్యంలో హనుమకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి సాదరంగా స్వాగతం పలికారు. అదేవిధంగా కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు ను వరంగల్ ఎనచవతీతీచటీ గెస్ట్ హౌజ్? లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా కోటి మంది మహిళలకు, మహిళా సంఘాలకు పట్టణాలలో వడ్డీ లేని రుణాలు

### :- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకము ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చెయ్యాలనే ఉద్దేశంతో పట్టణాలలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లకు మరియు మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... వడ్డీ లేని రుణాలు పంపిణీకి అన్ని మున్సిపాలిటీలలో ఈనెల 19 20.తేదిలలో వడ్డీ లేని రుణాలను మహిళ సంఘాల వారికి స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేసేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించి చెక్కులు పంపిణీ చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మున్సిపాలిటీల వారిగా 2023- 24, 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ క్రింది తెలిపిన విధంగా జారీ చేయడం జరిగింది.ఆలేరు 375 సంఘాలకు 78.87 లక్షలు. భువనగిరి -1170 సంఘాలకు 2.99 కోట్ల తొంభై తొమ్మిది లక్షలు. చౌటుప్పల్ 591 సంఘాలకు- 1.28 ఒక్కకోటి ఇరువై ఎనిమిది లక్షలు.మోత్కూరు 318 సంఘాలకు- 61.33 లక్షలు.

పోచంపల్లి 528 సంఘాలకు 1.11 ఒక కోటి పదకొండు లక్షలు.యాదగిరిగుట్ట 344 సంఘాలకు- 98.23 లక్షలు అదేవిధంగా 2025- 26 సంవత్సరానికి వివిధ బ్యాంకుల ద్వారా బ్యాంకు లింకేజీ మరియు స్త్రీ నిధి ద్వారా ఆలేరు - 179 సంఘాలకు 15.29 కోట్లు. భువనగిరి 334 సంఘాలకు 43.81 కోట్లు. చౌటుప్పల్ - 314 సంఘాలకు 30.58 కోట్లు. మోత్కూరు - 106 సంఘాలకు 10.48 కోట్లు.

పోచంపల్లి - 206 సంఘాలకు 17.93 కోట్లు. యాదగిరిగుట్ట - 87 సంఘాలకు 12.73 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు రామలింగం, అంజన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, వెంకట్రామ్ రెడ్డి,లింగ స్వామి మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులు ప్రాణాలు కోల్పోవడం, మరో ముగ్గురు గాయపడడం దురదృష్టకరం

### భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతిని):- సంక్రాంతి సెలవుల అనంతరం పాఠశాలకు కారులో వెళ్తున్న నల్గొండ కి చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు సూర్యాపేట జిల్లా అర్వపల్లి సమీపంలో జరిగిన విషాదకర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం, మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన ఉపాధ్యాయుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయులు త్వరగా కోలుకోవాలని,బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.

## భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అధిక మెజారిటీతో గెలిపించి.. భువనగిరిలో ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### - మాజీ కౌన్సిలర్ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయ మాజీ చైర్మన్.. దేవరకొండ నరసింహ చారి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రంలో వచ్చేవారమే మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ ఎలక్షన్ నోటిఫికేషన్ ఫిబ్రవరి రెండు వారంలో 117 మున్సిపల్లో 10 కార్పొరేషన్ ఎలక్షన్లు జరుగనున్నాయి. భువనగిరి మున్సిపల్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సుమారు తెలంగాణ రాష్ట్రంలో 10 మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్లు 117 మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ మన అభ్యర్థులని ఘనంగా గెలిపించుకొవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పై ఉందని,ముఖ్యంగా మన భువనగిరి నియోజకవర్గం లో ఉన్న మున్సిపల్లలో గెలిపించి మన అభిమాన నాయకుడు ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుక గా ఇవ్వాలని మాజీ కౌన్సిలర్, పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం మాజీ చైర్మెన్,యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి అన్నారు. ఇందులో భాగంగా ఇయ్యాల ఆదివారం జిల్లా ప్రతినిధితో మాట్లాడుతూ...చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం..మిత్రులారా నేను గెలుస్తా నాకే ఉంది అవకాశం అని హడావిడిగా కాకుండా భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునితో పాటు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పెద్దల సలహాలతో పాటు మన ఎం ఎల్ ఏ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా నిజాయితీగా సర్వే చేయించుకొని భువనగిరి నియోజకవర్గం లో ఉన్న పురపాలక సంఘాలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం..

కుంభం అనిల్ కుమార్ అన్న 40 స. ల గెలుపు చరిత్రను ఘనంగా చాటుదాం. దయచేసి చరిత్ర కలిగిన కాంగ్రెస్ కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టకుండా.. మనం అందరం అనిల్ అన్న కాంగ్రెస్ జెండా కుటుంబ సభ్యులుగా సమిష్టిగా కృషి చేసి మన ఐక్యతను చాటుకుందాం అని వారు పేర్కొన్నారు.